LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

నవంబర్ 2017

## మారిన అదృష్టం



30 ఏళ్ళ మొహమ్మద్ ఫరీద్‌కు పుట్టుకతోనే నీలి కళ్ళు ఉన్నాయి. అతను క్రమేపీ చూపు కోల్పోసాగాడు. స్థానిక ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేసినప్పటికీ, అతని చూపు తిరిగిరాలేదు. అతని కుటుంబం అన్ని ఆశలూ వదులుకుంది. అతను కూడా కుంగిపోయాడు. కానీ అదృష్టవశాత్తూ అటువంటి సమస్యకు ఎల్విపిఇఐలో చికిత్స పొందిన ఒక రోగిని వారు కలవడం జరిగింది. ఫరీద్ తల్లి మొట్టమొదటిసారి ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలోని తమ గ్రామం బయటకు అడుగుపెట్టి, హైదరాబాద్ వరకూ వచ్చింది. డా సునీతా చౌరసియా ఫరీద్ సమస్యను అంచనావేసి, అతని రెండు కళ్ళల్లో కెరటోప్లాస్టీ (కార్నియా మార్పిడి) చేసారు. ఇది జరిగి ఇప్పటికి సంవత్సరం అయింది. ఫరీద్ చూపు తిరిగిరావడంతో అతని కుటుంబం ఎంతో సంతోషంగా ఉన్నారు. ప్రస్తుతం వారు సమాజంలో ఇతరులకు ఈ చికిత్స గురించిన అవగాహనను పెంపొందిస్తున్నారు. "కార్నియా అంధత్వ చికిత్సకై కెరటోప్లాస్టీ చికిత్స ప్రయోజనాలు మారుమూల ప్రాంతాలలో చాలామందికి తెలియదు. అందువల్ల వారు అది తమ దురదృష్టమనుకుని సరిపెట్టుకుంటారు. అందుబాటులో ఉన్న చికిత్స గురించిన సందేశాన్ని ప్రచారంచేయడం ద్వారా 'అందరూ చూడగలిగేవిధంగా' అనే మా లక్ష్యానికి మద్దతునిస్తున్న మా రోగులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము" అంటున్నారు డా చౌరసియా.



"మా పాప జాహ్నవి ప్రాణాపాయమైన సమస్యలతో పుట్టింది – జన్మసిద్ధ గుండె సమస్య, శుక్లం మరియు రుబెల్లా. మా గ్రామంలోని డాక్టర్లు శస్త్రచికిత్స చేయడానికి నిరాకరించారు. విశాఖపట్టణం ఎల్విపిఇఐలోని అనుభవజ్ఞులు మరియు సమర్థులైన డాక్టర్ల బృందాన్ని నేను కలిసినప్పుడు నా పాప సురక్షితమైన చేతులలో ఉన్నదనే నమ్మకం కలిగింది. అనెస్థీషియా బృందం సహకారంతో డా మెర్లే ఫెర్నాండెజ్ శుక్లాన్ని తొలగించడానికి మొదటి శస్త్రచికిత్స చేసినప్పుడు పాపకు 27 రోజులు. ఇంట్రాక్యులర్ లెన్స్ అమర్చడానికి తన కుడి కన్ను చాలా చిన్నదిగా ఉండటంతో, కాంటాక్ట్ లెన్స్‌లను సూచించారు. దీనివలన చూపు మెరుగుపడింది కానీ తరువాత తనకు మెల్లకన్ను, ఆ తరువాత లేజీ ఐ వచ్చాయి. విషయాలు సానుకూలంగా లేవు – మంచి స్కూళ్ళు పాపను చేర్చుకోవడానికి సిద్ధంగా లేరు. డా వీరేందర్ సచ్‌దేవా తన కంటి సమస్యలకు విజయవంతంగా చికిత్స చేయడంతో నా సంతోషానికి అవధులు లేవు. ఇప్పుడు జాహ్నవి మంచి స్కూలుకు వెళ్తోంది. పాప చాలా బాగున్నదని తెలియజేయడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఎల్విపిఇఐతో మా అనుభవం అత్యద్భుతం. పాపకు చికిత్స చేసిన డాక్టర్లకు, సిబ్బంది అందరికీ నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని."

**ఎం శ్రీదేవి**

అమలాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్

"ఆతిథ్యం, మర్యాద మరియు సంరక్షణలతో నేను చాలా ముగ్ధుడినయ్యాను. ఇటువంటి సంస్థ ఉండటమనేది మనందరికీ ఒక గొప్ప గర్వకారణం. ఎల్విపిఇఐ హైదరాబాద్‌లో పేషంట్ కేర్ కౌన్సిలర్ శ్రీ వల్లూరి మౌగ్లీ కృష్ణ ఎంతో సహకరించారు!"

**వివేక్ ముంద్రా**